క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన మైనార్టీ నాయకులు



కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న నాయకులు

కొత్తగూడెంరూరల్/సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు హబీబ్ అల్లా బేగ్, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ అలీ కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు ఎండీ గౌస్‌పాషా, అహ్మద్‌షరీఫ్, షేక్ హసీనా, సుధాకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

ఇల్లెందు: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మార్కెట్ ప్రథమ శ్రేణి కార్యదర్శి సుచిత్ర, మార్కెట్ కార్యదర్శి నరేష్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.

ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్ట్

జూలూరుపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈఎల్‌టీఏ – ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. జూలూరుపాడు, పాపకొల్లు, పడమటనర్సాపురం, కాకర్ల, గుండెపుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9 తరగతుల విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జూలూరుపాడు హైస్కూల్ హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ రవికుమార్, కోకన్వీనర్ ఎస్.గురుమూర్తి, అబ్జర్వర్ సల్మాన్ రాజ్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు



అభినందిస్తున్న సీఈ ప్రభాకర్‌రావు

పాల్వంచ: టీఎస్ జెన్‌కో వాలీబాల్ క్రీడా పోటీల్లో కేటీపీఎస్ 5,6 దశల క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. గత నెల 28, 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలో జరిగిన స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈఆర్‌పీ సెంటర్‌లో నిర్వహించిన పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక సీఈ కార్యాలయంలో కెప్టెన్ వైటీఎంకె.రాజు, మేనేజర్ టి.వీరస్వామి, వైస్ కెప్టెన్ సీహెచ్.జేమ్స్ బాబు, క్రీడాకారులను సీఈ ఎం.ప్రభాకర్‌రావు అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ బి.మోక్షవీర్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ క్రీడాకారులకు...



విజేతలతో పరంధామరెడ్డి

కొత్తగూడెంటౌన్: ఇటీవల హనుమకొండలో జరిగిన సీఎం కప్ రెజ్లింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులను జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి పరంధామరెడ్డి అభినందించారు. శుక్రవారం కొత్తగూడెంలో పరంధామరెడ్డిని పతకాలు సాధించిన క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా డీవైఎస్‌ఓ మాట్లాడుతూ... రెజ్లింగ్‌లో పతకాలు సాధించి జిల్లాకు పేరు తెచ్చినందుకు క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు, కోచ్‌లు, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్‌రెడ్డి, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్ పాల్గొన్నారు.

ఒప్పందాన్ని అమలు చేయాలి

పాల్వంచరూరల్: సివిల్ సప్లై జీసీసీ హమాలీ కార్మికుల రేట్ల ఒప్పందాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డ రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక జీసీసీ బ్రాంచ్ కార్యాలయం వద్ద హమాలీ కార్మికుల చేపట్టిన సమ్మె దీక్షలను శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. కార్మికులకు పెరిగిన ధరలను 2024 జనవరి నుంచి అమలు చేస్తామని, ఏరియర్స్ సహా చెల్లిస్తామని, మహిళా స్వీపర్లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపైన అదనంగా రూ.1000 చెల్లిస్తామని, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని అంగీకరించారు. కానీ ప్రభుత్వం అమలు చేయకుండా జాప్యం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కె.సత్య, హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీను, రమేష్, జగదీష్ పాల్గొన్నారు.

మహిళలకు గర్వకారణం

సావిత్రిబాయి పూలే

దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 194వ జయంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పూలే జయంతిని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయినులు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మహిళా అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన కృషిని గుర్తు చేశారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు. విద్య ద్వారానే మహిళా విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే ఆలోచనలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో..





జూలూరుపాడు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, జూలూరుపాడు హైస్కూల్‌లో ఉపాధ్యాయినులకు సన్మానం



ఇల్లెందురూరల్: డిగ్రీ కళాశాలలో ..



టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..





సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి పాఠశాలలో.., జీఎం పర్సనల్ నికోలస్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు



కొత్తగూడెంరూరల్: త్రివేణి పాఠశాలలో...





టేకులపల్లి: బొమ్మనపల్లి ఉన్నత పాఠశాలలో.., ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే వేషధారణలో విద్యార్థినులు



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్ డీవీ



పాల్వంచరూరల్: సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



పడమటనర్సాపురం హైస్కూల్‌లో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎంఈఓ

స్వయం ఉపాధి సాధించాలి



హాజరైన మహిళలతో చైర్‌పర్సన్

కొత్తగూడెంఅర్బన్: మహిళలు మేకప్ నేర్చుకోవడం వలన ఉపాధి లభిస్తుందని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలో సయ్యద్ నస్రీన్ ప్రొఫెషనల్ సెలబ్రిటీ మేకప్ ట్రైనర్, గ్రేస్ మేకప్ అకాడమీ ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి కోసం చేతి వృత్తులను నేర్చుకోవాలని సూచించారు. సెమినార్‌కు ఇల్లెందు, భద్రాచలం, మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం నుంచి 250 మంది మహిళలు హాజరయ్యారు. అందరికీ మేకప్ గిఫ్ట్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నాగసీతారాములు, భాగవత్ శాంతి, షీ టీం ఎస్సై రమాదేవి, డాక్టర్ ఏ.ఉషారాణి, సీడీపీఓ రేవతి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి..

ఇల్లెందు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇంపాక్ట్ శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా మానసిక వికాసం, మనోధైర్యం, ఆత్మహత్య నిర్మూలన, యోగ తదితర ములపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. విద్యార్థులు డ్రగ్స్, మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు, అధ్యాపకురాలు నీరజ, ప్రసాద్‌బాబు, భాను ప్రసాద్, సోమేశ్వరరావు, ఉమాశంకర్, జగదీశ్వర్, వీరభద్రం, ఉషశ్రీ, ఉమమహేశ్వరీ, శైలజ, భూపాల్, కవిత, మంజుల, చైతన్య పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్ కల్పించండి..



కోదండరామ్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగుల ఈపీఎఫ్‌ను జీపీఎఫ్‌గా మార్చాలని టీఈఈఏ కేటీపీఎస్ 7వ దశ బ్రాంచ్ సెక్రటరీ ఆర్.రామకృష్ణ జాదవ్, 5, 6దశల సెక్రటరీ ఎండీ.సమీర్ అన్నారు. శుక్రవారం స్థానిక జెన్‌కో గెస్ట్‌హౌజ్‌లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వైటీపీఎస్‌ను ప్రైవేట్‌కు ఇవ్వకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. 2012 బ్యాచ్ ఏడీఈలకు పోస్టింగ్‌లు, కొత్త ఏఈలకు నియామక పత్రాలు ఇవ్వాలన్నారు. మరో విద్యుత్ థర్మల్, సోలార్ ప్లాంట్లను నిర్మించాలన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సీహెచ్.అనిల్‌కుమార్, భూక్యా రవి, ఏడీఈ ఎస్.జగదీష్, ఏఈలు పాల్గొన్నారు.

ఉదయ్‌కు పరామర్శ...

కొత్తగూడెంఅర్బన్: జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, కుటుంబ సభ్యులను, ఎమ్మెల్సీ కోదండరామ్ శుక్రవారం కొత్తగూడెంలో పరామర్శించారు. ఉదయ్‌కుమార్ సోదరుడు కళ్యాణ్ కృష్ణ ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ నేపథ్యంలో కోదండరాం ఉదయ్ కుమార్ నివాసానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో పానుగోటి సంపత్, వల్లాల భరత్, సాక్షి టీవీ శివ, చందు, ఇమంది హరికృష్ణ, శివ, సుమన్, వినయ్, సంపత్, నయీమ్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

ఇల్లెందురూరల్: క్షయ వ్యాధిపై అందరూ అవగాహన పెంచుకోవాలని రొంపేడు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కవిత, డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. మండలంలోని విజయలక్ష్మీనగర్ గ్రామపంచాయతీలో శుక్రవారం క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి అంటు వ్యాధి అని, దీర్ఘకాలిక రోగాలలో ప్రధానమైందని చెప్పారు. ఇది ఊపిరితిత్తులకు సంబంధించినది అయినా శరీరంలో ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉందన్నారు. క్షయ జబ్బు ఉన్నవారు దగ్గినా, తుమ్మినా లేదా ఉమ్మినా గాలి ద్వారా వేరే వారికి వ్యాప్తి చెందుతుందన్నారు.

వ్యాధి సోకినట్లు అనుమానం కలిగిన వారు వెంటనే సమీపంలోని పీహెచ్‌సీలో పరీక్షలు చేయించుకొని క్రమం తప్పకుండా మందులు వాడితే ఫలితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయండి..



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సుజాతనగర్: సుజాతనగర్ మండల కేంద్రంలో బస్సు షెల్టర్‌తో పాటు పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాదిగ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీఓలకు శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ... సుజాతనగర్ మండల కేంద్రంగా ఏర్పాటైనందున రద్దీ ఎక్కువగా ఉంటోందని, పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడం వలన మహిళలతో పాటు, అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.

అదేవిధంగా గతంలో మండల కేంద్రంలో ఉన్న బస్ షెల్టర్ స్థలం కబ్జాకు గురైందని ఆరోపించారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపకపోతే అన్నివర్గాల ప్రజలను సమీకరించి దీక్ష చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వేల్పుల భాస్కర్, కత్తి వెంకన్న, సిరిగిరి మురళి, కేసుపాక వెంకటేశ్వర్లు, మురిపిటి నాగేష్, మురిపిటి గణేష్, రంగపురి వెంకటేశ్వర్లు, కన్నయ్య గుండేటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

టేకులపల్లి: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం టేకులపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఆర్‌టీయూ 2025 క్యాలెండర్లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.రవీంద్రరావు, ఎంఈఓ అజ్మీర జగన్‌నాయక్, ఎంపీఓ జేఎల్ గాంధీ, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, రవి, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోతీలాల్, రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, మండల ఉపాధ్యక్షులు బాబా షఫీ ఉద్దీన్, మండల కార్యదర్శి బాలాజీ, మండల గౌరవ ఉపాధ్యక్షుడు రమణ, రామచంద్ర సింగ్, మండల నాయకులు సీతారామయ్య, రాందాస్, హతీరామ్, వెంకటరామయ్య, కోటేశ్వరరావు, చందులాల్, బలరాం, రమేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

పాల్వంచరూరల్: జగన్నాథపురం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్‌పీడీసీఎల్ ఏఈ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దమ్మ గుడి, జగన్నాథపురం, సోములగూడెం, పాండురంగాపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీ భజన మందిర్ 33/11 సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో శనివారం సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు నేతాజీ మార్కెట్, పెద్ద బజార్, చిన్న బజార్, కూలీలైన్, గాజులరాజం బస్తీ, హనుమాన్ బస్తీ, బూడిదగడ్డ, సాయినగర్, శ్రీనగర్ కాలనీ, గణేష్ బస్తీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న అజిత్

పాల్వంచరూరల్: హైదరాబాద్ మేడ్చల్‌లోని సీఎంఆర్ కళాశాలలో జరిగిన వీడియో ఘటనపై ప్రభుత్వం విచారణ జరపాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్ డిమాండ్ చేశారు. బస్వతారక కాలనీ పంచాయతీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాధ, కళ్యాణి, వైష్ణవి, వంశీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి గది నిర్మించండి..



మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రజాక్

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే – 5 ఇంక్‌లైన్ గనిలో ఇటీవల 15 మంది మహిళా ఉద్యోగులు విధుల్లో చేరారని, వీరికి అన్ని సౌకర్యాలతో విశ్రాంతి గది కేటాయించాలని గని మేనేజర్ శ్యాంప్రసాద్‌కు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సైమన్, కనకరావు, సాయి ప్రసాద్, వల్లాల సాంబమూర్తి, బాలు, బోరింగ్ శంకర్, సంపత్, ప్రభాకర్, శ్రీకాంత్, నాగేశ్వరరావు, హరియా, భుక్యా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి



డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పాల్వంచ: వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు భీంసింగ్, ఫరూక్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైవర్లు, యజమానులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డు భద్రత ఒక నినాదం కాదని, ఒక జీవన విధానం అన్నారు.

డ్రైవర్లు విధి నిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీటు బెల్ట్ తప్పక ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. నిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరం అన్నారు. ఓనర్లు డ్రైవర్లను నియమించుకునేప్పుడు వారికి లైసెన్స్‌లను సరిచూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గూడ్స్ వెహికిల్ ఓనర్స్ అధ్యక్షుడు వెంకట్, పలువురు డ్రైవర్లు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ ఇండియా డిమాండ్ డేను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

జూలూరుపాడు: ప్రజలు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న డిమాండ్లను ప్రచారంలోకి తీసుకొచ్చేందుకు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జనవరి 9న నిర్వహించే ఆల్ ఇండియా డిమాండ్ డేను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మా పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం అన్నారుపాడు గ్రామంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ధర్మా మాట్లాడుతూ... విత్తనాల నుంచి మార్కెట్ వరకు రైతులకు భారత ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని జాతీయ వార్తా పత్రికల్లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఊదరగొట్టిందని, వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ఐదు రెట్లు పెంచారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో 200 రోజుల పనిదినాలు కల్పించి, రోజుకు వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు, మధ్యతరహా రైతుల రుణాలను మాఫీ చేయాలని కోరారు. అటవీ హక్కు చట్టాన్ని సమగ్రంగా అమలు చేసి, పోడు భూములకు పట్టాలివ్వాలన్నారు. ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త రైతాంగ ఉద్యమంలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సర్దార్, చందు, మునియా, సుజాత, శాంతి, సరోజ, పార్వతి, జగ్‌మాల్, జగదీష్, అజయ్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి..



పాల్వంచరూరల్: మంత్రి పొంగులేటిని కలిసిన కిన్నెరసాని ప్రాంత యువకులు



సింగరేణి(కొత్తగూడెం): మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

పాల్వంచరూరల్: పాండురంగాపురం గ్రామంలోని రైతులకు గత ప్రభుత్వం పట్టాదారు పుస్తకాలు ఇవ్వలేదని, దీంతో ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదని స్థానిక రైతులు శుక్రవారం గ్రామ పర్యటనకు వచ్చిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రంలో అందజేశారు. అదే విధంగా కిన్నెరసానిలోని అద్దాలమేడ, పర్యాటక అభివృద్ధి పనులలో స్థానిక నిరుద్యోగ యువతీ, యువకులకు అవకాశాలు కల్పించాలని స్థానిక యువకులు వినతిపత్రం అందజేశారు.

రామవరం ప్రాంతానికి ఇళ్ల పట్టాలు ఇవ్వండి..

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి రామవరం ప్రాంతవాసులకు ఇంటి పట్టాలు అందజేయాలని, డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కొత్తగూడెంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం కొత్తగూడేనికి వచ్చిన మంత్రిని చైర్‌పర్సన్ కలిసి సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన 75 గజాల స్థలంలో ఇళ్లు కట్టుకునే అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకు కొత్తగూడెం మున్సిపాలిటీ నుంచి 14,377 మంది దరఖాస్తు చేసుకోగా.. రామవరం నుంచే దాదాపు 3,200 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. రామవరం వారికి కేవలం కరెంట్ బిల్లు, మున్సిపాలిటీ పన్నుచెల్లింపు రశీదులు తప్ప, ఎలాంటి హక్కు పత్రాలు లేవని, గతంలో రామవరంలో దాదాపు 1800 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారన్నారన్నారు. ఇక్కడి వారికి కనీసం పొజిషన్ సర్టిఫికెట్ అయినా ఇప్పించాలని కోరారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను డ్రా ద్వారా 807 మందికి ఎమ్మెల్యేలు, అధికారుల సమక్షంలో కేటాయించారని వాటిని త్వరితగతిన అందజేయాలని కోరారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎస్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎస్ దుర్గారాంప్రసాద్ -9000327175 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎస్. శేషయ్య - 99121 99148